**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27-06-2018.**

## <u>మైనర్ బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో 2009వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.354/2009 సెక్షన్ 302, 376, 201 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, భవానీపురానికి చెందిన 1) కొత్త ధనలక్ష్మీ(44), 2) కొత్త నాంచారయ్య(53)కు ఈ రోజు అనగా ది.27.06.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు వారు నిందితులకు జీవత ఖైదు మరియు రూ.3,500/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురంకు చెందిన కొత్తా ధనలక్ష్మీ తన అక్క కూతురు కనిపించడంలేదని ది.17.05.2009వ తేది అప్పటి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్.ఐ శ్రీ శ్రీనివాస్ గారు కేసు కట్టి దర్యాప్తుచేయగా దర్యాప్తులో భాగంగా ది.16.05.2009వ తేది గుర్తు తెలియని సుమారు 17 సంవత్సరాల బాలిక శవము గుంటూరు జిల్లా, తాడేపల్లి, కొండవీటి వాగు, బ్రిడ్జ్ డౌన్‌లోని నీటిలో కనిపించడంతో తాడేపల్లి పోలీసువారు అనాద శవంగా భావించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం పేపరు ప్రకటన చేయగా, దానినిచూచిన వన్‌టౌన్ పోలీసువారు శవ పంచనామా ఆదారంగా కేసును హత్యకేసుగా భావించి దర్యాప్తుచేపట్టగా అసలు విషయాలు బయటకు వచ్చాయి.

ఈ కేసులో కొత్త ధనలక్ష్మీ అక్క కూతురికి చిన్న తనంలోనే తన తల్లిదండ్రులు చనిపోవడంతో ఆమెను తన ఇంటికి తీసుకుని వచ్చి తన ఐదుగురు పిల్లతో పాటు ఆమెను కూడా పెంచుచుండగా, తన భర్త అయిన కొత్త నాంచారయ్యకు ఆ బాలికపై కన్ను కుట్టి తన భార్యకు తెలియకుండా గత కొంతకాలంగా ఆ బాలికను పాడు చేస్తునట్లు ఈ విషయం తెలిసి భార్యా భర్తల మద్య గొడవ జరగడంతో ఆ బాలికను అడ్డుతొలిగించాలనే క్రమంలో ఇద్దరు పథకం ప్రకారం ది.15.05.2009వ తేది సాయంత్రం సమయంలో ఆ బాలికను గొంతు నులిమి చంపి ఎవరికీ అనుమానం రాకుండా నాంచారయ్యకున్నటువంటి ఆటోలో ఆ బాలిక శవాని భార్యాభర్తలు ఇద్దరు రాత్రి సమయంలో ఆటోలో ఎక్కించుకుని, గుంటూరు జిల్లా, తాడేపల్లి, కరకట్ట, కొండవీటి వాగు, బ్రిడ్జ్ డౌన్‌లోని నీటిలో పడవేసినట్లు తేలడంతో వారిద్దరిని భవానీపురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకట రెడ్డి గారు అరెస్ట్ చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, భవానీపురానికి చెందిన 1) కొత్త ధనలక్ష్మీ(44), 2) కొత్త నాంచారయ్య(53)పై కేసు నిరూపించ బడటంతో, 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.27.06.2018న నిందితులకు జీవిత ఖైదును మరియు రూ.3,500 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 22 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---